# 12. దర్శనీయ ప్రదేశాలు




1. **మూసీ** నది హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌ల మధ్య ప్రవహిస్తూ ఉంది.
2. దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన యాత్రాస్థలం **తిరుపతి.**
3. న్యూఢిల్లీ **యమునా** నది ఒడ్డున ఉంది.
4. విశ్వనాగరిక నగరం **ఢిల్లీ.**
5. విశ్వనాగరిక పట్టణం **సిమ్లా.**
6. విహార స్థలాల్లో భూలోక స్వర్గంగా ప్రసిద్ధి చెందిన నగరం **శ్రీనగర్.**
7. మనరాష్ట్రంలో "ఇక్రిసాట్" గల నగరం **హైదరాబాద్.**
8. తిరుపతి పుణ్యక్షేత్రం **శేషాచల** కొండలలో ఉంది.
9. రాజస్థాన్ రాష్ట్రంలోని **ఆరావళి పర్వతాల**పై మౌంట్ అబూపై **దిల్వారా** జైన దేవాలయాలు కలవు.
10. సిమ్లా **హిమాచల్ ప్రదేశ్** రాష్ట్ర రాజధాని.
11. తమిళనాడులో నీలగిరి పర్వతాలలోని ఊటీని **ఉదకమండలం** అని కూడా అంటారు.
12. వారణాశి **గంగా** నది ఒడ్డున కలదు.
13. అబూ కొండలలో ఎత్తైన శిఖరం **గురుశిఖర్.**
14. **ISRO** : Indian Space Research Organisation
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.




## ప్రశ్నలు – జవాబులు

**1. భారతదేశంలోని దర్శనీయ ప్రదేశాలు ఏవి?**

జ. **భారతదేశంలోని దర్శనీయ ప్రదేశాలు**

1. హైదరాబాదు
2. తిరుపతి
3. బెంగుళూరు
4. ఢిల్లీ
5. ఊటీ
6. శ్రీనగర్
7. వారణాశి
8. మౌంట్ అబూ
9. సిమ్లా




**2. హైదరాబాదు యొక్క చారిత్రక ప్రాముఖ్యతను తెల్పండి?**

జ. **హైదరాబాదు యొక్క చారిత్రక ప్రాముఖ్యత**

1. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రాజధాని హైదరాబాదు.
2. చారిత్రక ప్రాముఖ్యత గల నగారాల్లో హైదరాబాద్ ఒకటి.
3. హైదరాబాద్ ప్రముఖ విద్యా, సాంస్కృతిక కేంద్రం.
4. గోల్కొండ కోటను కుతుబ్ షాహీలు నిర్మించారు.
5. మినార్లు, మసీదులు, భవంతులు అనేకం కలవు.
6. సాలార్ జంగ్ మ్యూజియం, టాంక్ బండ్, బిర్లా మందిర్ వంటి దర్శనీయ ప్రదేశాలు కలవు.
7. అసెంబ్లీ భవనం, రామోజీ ఫిల్మ్ సిటీ కలవు.
8. దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయం కూడా కలదు.
9. హైదరాబాదు, సికింద్రాబాదుల మధ్య మూసీ నది ప్రవహిస్తున్నది.
10. అంతర్జాతీయ విమానాశ్రయం శంషాబాద్ లో కలదు.
11. ఉస్మానియా విశ్వవిద్యాలయం కలదు.
12. BHEL, HMT వంటి అనేక పరిశ్రమలు కూడా కలవు.







**3. శ్రీనగర్ సహజ సౌందర్యాలేవి?**

జ. **శ్రీనగర్ సహజ సౌందర్యాలు**

1. శ్రీనగర్ జమ్మూ – కాశ్మీర్ రాష్ట్ర వేసవి రాజధాని.
2. ఇది జీలం నది ఒడ్డున ఉంది.
3. ఇచ్చట అందమైన కాశ్మీర్ లోయ కలదు.
4. విలాసవంతమైన కుటీరాలు కలవు.
5. అందమైన నది గట్లు.
6. సుందరమైన పర్వతాలు.
7. ఆకర్షణీయమైన దృశ్యాలు.
8. పర్వతారోహణకు, స్కేటింగ్‌కు అవకాశాలున్నాయి.
9. శ్రీనగర్‌ను ప్రపంచంలోని విహార స్థలాలలో భూలోక స్వర్గంగా పేర్కొంటారు.
10. చిత్రమైన గృహ సముదాయాలు కలవు.
11. ఇచ్చట అందమైన కాలువలు కలవు.
12. దాల్ సరస్సు, ఫ్లోటింగ్ గార్డెన్స్, మొఘల్ గార్డెన్స్‌లు ప్రత్యేక ఆకర్షణలు.







K.S. BOOKS BY K. SURESH - 9441775926